# Eenadu

## రేపటి నుంచి 2011 గ్రూప్-1 మెయిన్స్ పునఃపరీక్ష

### క్యాలిక్యులేటర్లకు అనుమతి

ఈనాడు, హైదరాబాద్: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్న 2011 గ్రూప్-1 మెయిన్స్ పునఃపరీక్షకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈనెల 14, 17, 19, 21, 23 తేదీల్లో హైదరాబాద్‌లోని 17 కేంద్రాల్లో ఈ పరీక్ష జరగబోతోంది. మొత్తం 8782 మంది అభ్యర్థులకు హైదరాబాద్‌లో ఏర్పాట్లు చేశామని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పార్వతి సుబ్రమణ్యన్ తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8.30 నిమిషాల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. హాల్ టికెట్‌తోపాటుగా తమ వ్యక్తిగత గుర్తింపు కార్డు తీసుకొని రావలసి ఉంటుంది. క్యాలిక్యులేటర్లు, సైంటిఫిక్ క్యాలిక్యులేటర్లను అనుమతిస్తారు. ప్రోగ్రామబుల్ క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్లను, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని కార్యదర్శి వివరించారు. పూర్తి వివరాలకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్ చూడవచ్చు